ప్రతిపక్షం

www.prathipaksham.in

మంగళవారం 07.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 197 పేజీలు:12 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu

మిథాలీ రాజ్‌కు అరుదైన గౌరవం 12

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం కోటా కేటాయింపు వివాదాస్పదంగా మారింది. గతంలో 29 శాతం ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం జీఓ 9 ద్వారా దీన్ని పెంచింది. ఈ మేరకు బీసీ నాయకులు స్వాగతించగా, కొందరు ఇది రాజ్యాంగానికి విరుద్ధమని సవాలు చేశారు. హైకోర్టులో ఈ కేసు ఇప్పటికే పెండింగ్‌లో ఉంది. ఈ నిర్ణయంతో బీసీ కోటా విషయంలో హైకోర్టులో బుధవారం విచారణకు మార్గం సుగమం అయింది. ఎన్నికలు ఆలస్యం కాకుండా చూడాలని ప్రభుత్వం ఆశిస్తోంది. బీసీ సంఘాలు ఈ తీర్పును స్వాగతించాయి.

హైకోర్టులోనే తేల్చుకోండి

ఇక్కడికెందుకు వచ్చారు?! .. అక్కడే విచారణ జరుగుతోంది కదా!

- ఉపసంహరణకు అవకాశం ఇస్తున్నాం
- 'వంగా' పిటిషన్ ను కొట్టేసిన సుప్రీంకోర్టు
- హైకోర్టు స్టే ఇవ్వకపోవడంతో వచ్చామన్న పిటిషనర్
- ఈ వాదనను అంగీకరించని సుప్రీంకోర్టు బెంచ్
- 42 శాతం బీసీ వాటాకు దారి సుగమం
- రాష్ట్ర ప్రభుత్వానికి స్వల్పంగా దక్కిన ఊరట
- రేపు విచారణ జరుపనున్న హైకోర్టు బెంచ్
- సుప్రీం తీర్పును స్వాగతించిన కాంగ్రెస్ నేతలు
- చిత్తశుద్ధితో వాటా అమలు చేస్తామన్న 'పొన్నం'
- ఆటంకాలకు కారణం బీజేపీ, బీఆర్ఎస్ అని ఆరోపణ

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 6: బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ 9ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు సోమవారం డిస్మిస్ చేసింది. ఈ కేసు విచారణ హైకోర్టులో జరుగుతున్నందున అక్కడే తేల్చుకోవాలని స్పష్టం చేసింది. తమ వాదనలను అక్కడే వినిపించాలని సూచించింది. స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రభుత్వం జీఓ 9 జారీ చేసింది. దీనిని సవాలు చేస్తూ వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ వేశారు. హైకోర్టులో ఈ కేసు ఇప్పటికే విచారణలో ఉండగా, సుప్రీంకు ఎందుకు వచ్చారని జస్టిస్ విక్రమ్ నాథ్ పిటిషనర్లను ప్రశ్నించారు. రాజ్యాంగం 32వ విభాగం కింద పిటిషన్ దాఖలు చేశామని, హైకోర్టు బుధవారం విచారణ నిర్వహించనుందని, స్టే ఆర్డర్ లేకపోవడంతో సుప్రీంకు వచ్చామని పిటిషనర్ న్యాయవాది వాదించారు. అయితే జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా బెంచ్ ఈ వాదనను

..:: మిగతా 2లో

నవంబర్ 11న 'జూబ్లీహిల్స్' పోలింగ్

ఉపఎన్నిక షెడ్యూల్ విడుదల చేసిన సీఈసీ

13న జారీ కానున్న నోటిఫికేషన్

- నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ 21
- పరిశీలన 22న, ఉపసంహరణ గడువు 24
- నవంబర్ 14న ఓట్ల లెక్కింపు: ఫలితాలు
- అన్ని పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు
- బిహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ కూడా విడుదల
- రెండు దశలలో ఎన్నికలు నిర్వహిస్తామన్న సీఈసీ
- నవంబర్ 6న తొలిదశ, నవంబర్ 11న రెండో దశ

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ నుమంగళవారం కేంద్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. నవంబర్ 11న పోలింగ్, 14న లెక్కింపు జరుగుతుందని పేర్కొంది. ఈనెల 13న ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్లకు ఈ నెల 21 వరకు గడువు విధించారు. అలాగే స్వీకరించిన నామినేషన్లను 22వ తేదీన పరిశీలించనున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఉప ఎన్నికను స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. నోటిఫికేషన్ ఈ నెల 13న వెలువడుతుంది. నామినేషన్ల దాఖలు చివరి తేదీ 21, పరిశీలన 22, ఉపసంహరణ గడువు 24గా నిర్ణయించారు. ఓటింగ్ నవంబర్ 11న,

..:: మిగతా 2లో

ఎకరం ₹177 కోట్లు!

- రాయదుర్గంలో రికార్డు స్థాయిలో భూమి వేలం
- 7.67 ఎకరాలకు ఎకరానికి ₹177 కోట్లు
- అన్ని చరిత్రాత్మక రికార్డులు బద్దలు

..:: 3లో

'మీపై దాడి భారతీయులను ఆగ్రహానికి గురి చేసింది'

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై షూ దాడిని ప్రధాని నరేంద్ర మోడీ ఖండించారు. భారత సీజేఐపై దాడికి యత్నించడంపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఆయన సీజేఐతో మాట్లాడారు.

11

ఎన్నికల్లో పోటీ చేస్తున్నా..

ప్రశాంత్ కిశోర్ ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం బిహార్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో తాను సిద్ధంగా ఉన్నానని ప్రశాంత్ తెలిపారు.

11

అమెరికాలో భారత సంతతి వ్యాపారి దారుణ హత్య

అగ్రరాజ్యం అమెరికాలో భారత సంతతి వ్యాపారి దారుణ హత్యకు గురయ్యారు. పెన్సిల్వేనియా లోని పిట్స్‌బర్గ్ లో తన మోటెల్ బయట అతడిపై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు.

11

ఎవరెస్టుపై మంచు తుఫాను

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పర్వతం ఎవరెస్ట్ పై మంచు తుఫాను బీభత్సం సృష్టించింది. దాదాపు1,000 మంది ట్రెక్కర్స్ వేల అడుగుల ఎత్తులో ఈ తుఫానులో చిక్కుకుపోయారు. రంగంలోకి దిగిన రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపడుతున్నాయి.

11

సీజేఐ గవాయ్‌పై దాడికి యత్నం

సుప్రీంకోర్టులో లాయర్ హల్‌చల్

- షూ విసిరేందుకు యత్నించిన న్యాయవాది
- అడ్డుకుని బయటకు పంపించిన సెక్యూరిటీ
- ఇటువంటివి తనను ప్రభావితం చేయలేవన్న సీజే

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, అక్టోబర్ 6: దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో సోమవారం నాడు నాటకీయ పరిణామం చోటుచేసుకుంది. సీజేఐ బీఆర్ గవాయి ఎదుట ఒక లాయర్ హల్ చల్ చేశాడు. ఏకంగా సీజేఐ ఎదుట షూ తీసి దాడి చేయాలని ప్రయత్నించడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. భద్రతా సిబ్బంది ఆ లాయర్‌ను బయటకు పంపడానికి ప్రయత్నించగా, బయటకు వెళ్తూ 'సనాతన్ కా అపమాన్ నహీ సహేగా హిందుస్థాన్' (సనాతన ధర్మాన్ని అవమానించడాన్ని హిందుస్థాన్ సహించదు) అనే నినాదం కూడా చేవాడు. ఈ సంఘటన సుప్రీంకోర్టులో ఉదయం 11 గంటల ప్రాంతంలో జరిగింది. ఈ ఘటన తర్వాత సీజేఐ కోర్టులో ఉన్న న్యాయవాదులను వాదనలు కొనసాగించాలని కోరారు. ఇలాంటి విషయాలతో తాను ఏమాత్రం ప్రభావితం కానని స్పష్టం చేశారు. ఖజురహోలో ఏడు అడుగుల ఎత్తయిన విష్ణు విగ్రహాన్ని తిరిగి

..:: మిగతా 2లో

ఉద్యమానికి మల్లోజుల గుడ్ బై

- పార్టీ వీడుతున్నట్లు కేడర్‌కు లేఖ
- కొన్ని తప్పుల వల్ల తీవ్ర నష్టాన్ని చూడాల్సి వచ్చింది
- ఉద్యమం ఓటమి పాలు కాకుండా కాపాడలేకపోయా
- అనవసర త్యాగాలకు ఫుల్ స్టాప్ పెట్టాలి
- సరైన నిర్ణయం తీసుకుంటారని కేడర్ కు పిలుపు

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ సంచలన ప్రకటన చేశారు. పార్టీని వీడుతున్నట్లు కేడర్ కు

..:: మిగతా 2లో



వైద్యశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

- 'పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్' పై విప్లవాత్మక ఆవిష్కరణ
- అమెరికాకు చెందిన మేరీ ఇ బ్రంకో, ఫ్రెడ్ రామ్‌స్‌డెల్..
- జపాన్‌కు చెందిన షిమోన్ సకాగుచికి పురస్కారం

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: వైద్య శాస్త్రంలో చేసిన విశేష కృషికిగాను ప్రముఖ శాస్త్రవేత్తలు మేరీ ఇ బ్రున్‌కో, ఫ్రెడ్ రామ్‌స్‌డెల్, షిమన్ సకాగుచీకి ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం అంచించనున్నట్లు నోబెల్ జ్యూరీ

..:: మిగతా 2లో

ఫార్మా రంగంలో మరో మైలురాయి

- రూ.9 వేల కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చిన అమెరికా కంపెనీ
- హైదరాబాద్ లో ఎల్ లిల్లీ కంపెనీ మాన్యుఫాక్చరింగ్ హబ్
- ఇక్కడి నుంచే ప్రపంచ స్థాయి ఔషధాల తయారీ.. సేవల విస్తరణ
- సీఎంరేవంత్ రెడ్డితో కంపెనీ ప్రతినిధుల చర్చలు

..:: 2లో